'అయితం' కు సీఎల్పీ నేత భట్టి కన్నీటి వీడ్కోలు..వివరాలు లోపలి పేజీలో



keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

శనివారం, 03 డిసెంబర్ 2022 పేజీలు : 08

# దేశానికి ఆదర్శం

## తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు..ఎమ్మెల్సీ తాతా మధు

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 2, కెరటం న్యూస్**

దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో భాగంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ గౌతమ్ అధ్యక్షతన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి భవనంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎటువంటి వైద్య సేవలు అందించామో ప్రభుత్వ వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఎటువంటి వైద్య విపత్తులు వచ్చిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మెడకల్ కాలేజీను మంజూరు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక చొరవతో ఖమ్మం జిల్లాకు మంజూరైన మెడికల్ కాలేజ్ ను రానున్న విద్యా సంవత్సరం నుండే మెడికల్ కాలేజ్ తరగతులు ప్రారంభం కానున్నాయి అని తెలియజేశారు. మెడికల్ కాలేజ్ అందుబాటులోకి రానున్న తరుణంలో వివిధ వైద్య సేవలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో తేవాల్సిన మరిన్ని మౌలిక సదుపాయాల గురించి జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో మరియు వైద్య అధికారులతో చర్చించారు. ప్రభుత్వాసుపత్రిలో గత ఏడాది నుండి అందించిన వైద్య సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైద్య అధికారులు వారికి వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని, క్లీనింగ్ సెక్షన్ కే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ గౌతమ్, జెడ్పీ చైర్మన్ కమల్ రాజ్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వివిధ వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### కొణిజర్ల జడ్పీటీసీ దంపతుల ఔదార్యం

### రాధమ్మ కుటుంబానికి

# ఆర్థిక సాయం



**కొణిజర్ల, డిసెంబర్ 2, కెరటం న్యూస్**

తమ రాజకీయ ప్రస్థానంలో ఎందరో నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి సాయం చేసిన కొణిజర్ల జడ్పీటీసీ పోట్ల కవిత, టీఆర్ఎస్ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు దంపతులు తాజాగా ఆపదలో ఉన్న మరో కుటుంబానికి అండగా నిలిచారు. కష్టాల్లో తాము ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కొణిజర్ల మండలం లోని అంజనాపురం గ్రామానికి చెందిన తెరాస పార్టీ సానుభూతి పరులు బుర్రి వెంకట్ ఇటీవల అనారోగ్యంతో చనిపోయినారు, ఈవిషయాన్ని తెలుసుకున్న కొణిజర్ల జడ్పీటీసీ పోట్ల కవిత, తెరాస పార్టీ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు బుర్రి వెంకట్ కుటుంబాన్ని పరామర్శించి, వారి భార్య రాధమ్మకు, కుటుండానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి ఆర్థిక సహాయాన్ని అందించినరు, ఈకార్యక్రమంలో జిల్లా రైతు బందు కమిటీ సభ్యులు పోగుల శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ నాగవేణి రాంబాబు, మండల నాయకులు చల్లగొండ రమేష్, బాలస్వామి, ప్రసాద్, పుల్లయ్య, వెంకయ్య, విరయ్య నాగేశ్వరావు, మాజీ ఎంపీటీసీ లూర్థు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### రేపు ప్రయివేటు వైద్యుల

# క్రికెట్ టోర్నమెంట్

## టోర్నీ ఆర్గనైజింగ్ చైర్మన్ డా.ప్రదీప్ కూరపాటి వెల్లడి

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 2, కెరటం న్యూస్**

రేపు (4వ తేదీ ఆదివారం) సర్దార్ పటేల్ స్టేడియంలో హైదరాబాద్ స్టైజర్స్ ఫార్మా స్యూటికల్స్ ఆధ్వర్యంలో ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ జిల్లాల వైద్యులు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ క్రికెట్ టోర్నీ జరుగుతుందని ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ కురపాటి ప్రదీప్ తెలిపారు. ఖమ్మం కొత్తగూడెం భద్రాద్రి, నల్గొండ జిల్లాల మధ్య లీగ్ ఛాంపియన్షిప్ జరుగు తుందన్నారు. దీని నిర్వహణ బాధ్యతలను హైదరాబాద్ స్టైజర్స్ ఫార్మాసిటికల్స్ వారి సౌజన్యంతో జరుగు తుందని ప్రముఖ డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ వెంకట్రెడ్డి డాక్టర్ బిఎస్ రావు వ్యవహరిస్తారని తెలిపారు. స్నేహ పూర్వక వాతావరణంలో పోటీలు జరుగుతాయన్నారు.



# వడ్డెరలను ఎస్టీల్లో చేర్చాలి

## ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం ఆధ్వర్యంలో సీఎల్పీ నేత భట్టికి వినతిపత్రం అందజేత

**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 2, కెరటం న్యూస్**

వడ్డెర్లను బీసీ జాబితాలో నుండి తొలగించి ఎస్టీ జాబితలో చేర్చాలనీ, వడ్డెరలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాత్రి మధిర శాసనసభ్యులు, సీఎల్పీనేత మల్లు భట్టివిక్రమార్కకు వినతిపత్రం సమర్పించారు. పందిళ్లపల్లి ఎంపీటీసీ సభ్యులు ఓర్సు వీరభద్రం ఆధ్వర్యంలో సీఎల్పీనేతకు వినతి పత్రం సమర్పించారు. సీఎల్పీ నేతగా తెలంగాణ సర్కారుపై ఒత్తిడితెచ్చి వడ్డెరలకు సాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వడ్డెరలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తమ వినతిపత్రం ద్వారా భట్టి విక్రమార్క దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి వడ్డెర కులానికి నాయ్యబద్దంగా రావాల్సిన హక్కులను సాధించుకునేందుకు కృషిచేస్తు న్నామన్నారు. వడ్డెర కార్మికులు వృత్తిలో ప్రమాదశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.20 లక్షలు రూపాయలు,గాయపడిన వారికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితబంధు లాంటి వివిధ రకాల సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం వడ్డెర కులానికి అందిచాలని డిమాండ్ చేశారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. వడ్డెర కార్పొరేషను రూ.వెయ్యి కోట్లు నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రతి చదువుకునే వడ్డెర విద్యార్థిని, విద్యార్తులకు గురుకుల పాఠశాలలో ప్రత్యేక రిజర్వేషన్



కల్పించాలన్నారు. వడ్డెర కాంట్రాక్టులకు ప్రభుత్వ పనుల్లో 20శాతం ఈఎండి లేకుండా పనులు కేటాయించాలని కోరారు. వడ్డెర్లకు బండ క్వారీల పైన పూర్తి హక్కులను కల్పించాలన్నారు. వడ్డెర జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించాలి. ప్రభుత్వం నామినేట్ పదవులను వడ్డెరలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో వడ్డెర కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉప్పల్ భగయత్‌లో ప్రభుత్వం నిర్మించబోయే వడ్డెర ఆత్మ గౌరవ భవనాన్ని మా సంఘం బలపరిచిన జెరిపట్టి సత్యనారయణ రాజు ట్రస్ట్ ద్వారా నిర్మాణం చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్లలో వడ్డెరులకు ఆవకాశం కల్పించాలని కోరారు. ఓర్సు వీరభద్రం వెంట బత్తుల రాంబాబు, తదితరులున్నారు.